# ప్రజా సమస్యలు పట్టించుకునే

# అభ్యర్థికే మద్దతు!

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కుందూరు గోపాల్ రెడ్డి




**హనుమకొండ,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే మార్చి నెలలో జరగనున్న వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో పట్టభద్రులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు ఆలోచించి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే అభ్యర్థినే ఎన్నుకోవాలని తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా కో–ఆర్డినేటర్ కుందూరు గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజున హనుమకొండ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుందూరు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చారని, ప్రజల సమస్యలను విస్మరించారని విమర్శించారు. ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 2 శాతం మాత్రమే ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై శ్రద్ధ చూపుతున్న పాలకులు, మిగిలిన 98 శాతం సాధారణ ప్రజల, పెన్షనర్ల సమస్యలను పూర్తిగా పక్కన పెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను గతంలో సహకార శాఖలో సీనియర్ ఇన్‌స్పెక్టర్, ఆడిటర్‌గా పనిచేసి నలభై ఏళ్లకు పైగా ప్రజాసేవలో ఉన్న తనకు ప్రజల, పెన్షనర్ల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని గోపాల్ రెడ్డి తెలిపారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న అనుభవం తనకు ఉందని, రాజకీయ ప్రయోజనాలు కాకుండా కేవలం ప్రజా సేవే లక్ష్యంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

పట్టభద్రులందరూ ఓటు హక్కును పొంది, విజ్ఞత తో ఆలోచించి ప్రజా సేవా దృక్పథం కలిగిన అభ్యర్థులను గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పెన్షనర్స్ అధ్యక్షులు కుందూరు గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పిండి కుమారస్వామి, వైస్ ప్రెసిడెంట్ పగడాల సరళ, కార్యదర్శి ఎల్లంభట్ల శేషయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముదిగంటి వెంకటేశ్వర్లు, యూనిట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గన్నోజు సదానంద చారి, జాయింట్ సెక్రెటరీలు కుందూరు జగదీశ్వర్ రెడ్డి, నోముల ప్రభాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొండం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.